నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# ములుగు
# జయశంకర్ భూపాలపల్లి

శుక్రవారం 20 అక్టోబర్ 2023 | FRIDAY, OCTOBER 20, 2023 | MULUGU JAYASHANKAR BHUPALPALLY | పేజీలు PAGES : 12


## భారీ మెజార్టీతో గెలిపించాలి

- అభివృద్ధి, సంక్షేమానికి పట్టం కట్టాలి
- నాగజ్యోతిని గెలిపిస్తే ములుగు మరింత అభివృద్ధి
- నియోజకవర్గ ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి
- అబ్బాపురంలో ప్రచారాన్ని ప్రారంభించిన పోచంపల్లి
- బతుకమ్మలతో స్వాగతం పలికిన గ్రామస్తులు

2



అబ్బాపూర్‌లో ప్రజలకు అభివాదం చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి, పక్కన పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, సాంబారి సమ్మారావు, వినయ్‌కుమార్



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

## ఆశీర్వదించి.. అభివృద్ధికి పట్టం కట్టండి

- మండల సమగ్ర ప్రగతికి అన్ని విధాలుగా సహకరించా
- జన్మనిచ్చిన చెల్పూర్‌లోని ప్రతి ఒక్కరూ నా తోబుట్టువే..
- రూ. 10కోట్లతో గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేశా
- నియోజకవర్గానికి ఆదర్శంగా మెజార్టీ ఉండాలి
- అభివృద్ధి, పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర
- బీజేపీ, కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో భారీ చేరికలు

8

అసెంబ్లీ ఎన్నికల్లో తనను ఆశీర్వదించాలని, సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవతో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని భూపాలపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పలు గ్రామాల్లో పార్టీ కార్యకర్తలు, నాయకులతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 'నాకు జన్మనిచ్చిన ఊరు చెల్పూర్‌లో ఉండే ప్రతి ఒక్కరూ నా తోబుట్టువుగా భావించి గ్రామానికి అనేక నిధులు సమకూర్చి అభివృద్ధి పథంలో నిలిపానన్నారు. 10 ఏళ్లలో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి, పట్టణాలకు దీటుగా పల్లెలను తయారు చేసుకున్నామని, రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటు వేసి మరింత అభివృద్ధికి పట్టం కట్టాలని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో జరుగుతున్న అభివృద్ధి, మ్యానిఫెస్టోలోని ప్రతి అంశంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. *- గణపురం, అక్టోబర్ 19*



బాలసముద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మాట్లాడుతున్న మంత్రి సత్యవతిరాథోడ్ పక్కన చీఫ్ విప్ దాస్యం, ఎమ్మెల్సీ పోచంపల్లి, ఎంపీలు దయాకర్, కవిత

# కాంగ్రెస్ షో అట్టర్ ఫ్లాప్

- కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఆరు హామీలు ఎందుకు అమలు చేయడం లేదు
- రాహుల్ గాంధీ మాటలు హాస్యాస్పదం
- మేడారం జాతరకు జాతీయ హోదా ఇప్పుడు గుర్తుకొచ్చిందా?
- విభజన హామీలపై పార్లమెంట్‌లో ఎప్పుడైనా మాట్లాడారా?
- కాంగ్రెస్ తెచ్చిన పోడు చట్టంతో గిరిజనులకు అన్యాయం
- ఢిల్లీ నాయకుల నిర్ణయాలు గల్లీ ప్రజలకు అవసరం లేదు
- కేసీఆర్ పాలనలోనే ములుగు ప్రాంతం అభివృద్ధి
- ములుగులో గులాబీ జెండా ఎగురవేస్తాం
- విలేకరుల సమావేశంలో మంత్రి సత్యవతిరాథోడ్
- రాజకీయ లబ్ధి కోసమే రాహుల్ పర్యటన
- ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి
- హాజరైన చీఫ్ విప్ దాస్యం, ఎంపీలు పసునూరి, కవిత

IV

## రాహుల్, ప్రియాంక గాంధీల ములుగు పర్యటనకు ఆదరణ కరువు

*కాంగ్రెస్ ములుగు సభ అట్టర్ ఫ్లాప్ అయిందని, ఆ పార్టీ అగ్రనేతలు రాహుల్, ప్రియాంకా గాంధీల మాటలకు ప్రజల నుంచి కనీసం స్పందన కూడా లభించలేదని స్త్రీ, శిశు, గిరిజన సంక్షేమ శాఖల మంత్రి సత్యవతిరాథోడ్ ఎద్దేవా చేశారు. గురువారం బాలసముద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీలు దయాకర్, కవితతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఢిల్లీ నేతల మాటలను గల్లీ ప్రజలు విశ్వసించరని, అరవై ఏళ్లు ఉమ్మడి రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్ కనీసం రామప్ప ఆలయాన్ని పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఇప్పుడు అధికారదాహంతో జాతీయ హోదా కల్పిస్తామని చెప్పడం హాస్యాస్పదమని, విభజన హామీలపై ఏనాడైనా రాహుల్ గాంధీ, రేవంత్ మాట్లాడారా? అని ప్రశ్నించారు. కేసీఆర్ పాలనలోనే ములుగు ప్రాంతం అభివృద్ధి చెందిందని, ఈ సారి ఇక్కడ గులాబీ జెండా ఎగురవేస్తామని స్పష్టం చేశారు. రాజకీయ లబ్ధి కోసమే రాహుల్ ములుగులో పర్యటించారని ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు.* - హనుమకొండ, అక్టోబర్ 19

## అభివృద్ధి, పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లోకి..



మహాముత్తారం: గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మధూకర్

- బీఆర్ఎస్‌లో చేరిన ముదిరాజ్ సంఘం, కాంగ్రెస్ నాయకులు
- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్
- బోగ్‌బండారో, తీజ్ వేడుకల్లో ప్రత్యేక పూజలు

8లో

## ఏసీబీ వలలో పరిశ్రమల శాఖ జీఎం

- రూ.15వేలు తీసుకుంటూ పట్టుబడిన శ్రీనివాస్
- వాహనం సబ్సిడీ కోసం దరఖాస్తు చేసుకున్న లచ్చిరాం
- రూ.60వేలు డిమాండ్ చేయగా ఏసీబీని ఆశ్రయించిన బాధితుడు
- లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న అధికారులు

IV



లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన గంగాధర శ్రీనివాస్